నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్

గురువారం 19 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 19, 2023
MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD



# బాల్క సుమన్‌కే మా మద్దతు

**ఆదిల్‌పేట్‌లో గౌడ సంఘం నాయకుల ఏకగ్రీవ తీర్మానం**



మందమర్రి రూరల్ : తీర్మాన పత్రం చూపిస్తున్న గౌడ సంఘం నాయకులు

**మంచిర్యాల జిల్లా** మందమర్రి మండలంలోని ఆదిల్‌పేట్‌లో ఎంపీపీ గుర్రం మంగా శ్రీనివాసగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మందమర్రి మండల స్థాయి గౌడ కులసంఘం సమావేశం జరిగింది. సంఘం మండల అధ్యక్షుడు గుర్రం శ్రీనివాసగౌడ్‌తో పాటు గ్రామ పంచాయతీల అధ్యక్షులు హాజరయ్యారు. వచ్చే ఎన్నికల్లో చెన్నూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌కే తమ మద్దతు అని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అంతకుముందు విప్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. జడ్పీటీసీ వేల్పుల రవి, కో ఆప్షన్ మెంబర్ నసీరొద్దీన్, గౌడ సంఘం నాయకులు పోషగౌడ్, సుధాకర్‌గౌడ్, శంకర్‌గౌడ్, లింగాగౌడ్, తిరుపతిగౌడ్, సత్యగౌడ్ ఉన్నారు.

**- మందమర్రి రూరల్, అక్టోబర్ 18**



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న లక్సెట్టిపేట కాంగ్రెస్ జడ్పీటీసీ ముత్తె సత్తయ్య

# చేరికల పర్వం

**కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన లక్షెట్టిపేట జడ్పీటీసీ**

- తిమ్మాపూర్ ఉపసర్పంచ్ ముత్తె రాజ్‌కుమార్, సీనియర్ నాయకుడు చంద్రమౌళి చేరిక
- ఇతర పార్టీల వైపు చూస్తున్న హస్తం ఆశావహులు
- లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల్లో కాంగ్రెస్ ఢీలా
- పీఎస్ఆర్ ఒంటెద్దు పోకడలు నచ్చకే పార్టీని వీడుతున్న నాయకులు

**బీఆర్ఎస్.. బీఆర్ఎస్.. బీఆర్ఎస్..** ఏ నోట విన్నా ఇదే మాట.. చివరకు కాంగ్రెస్ నాయకులు కూడా భారత రాష్ట్ర సమితిని తలచుకుంటున్నారు. దీనికి కారణం లేకపోలేదు.. నెల రోజులుగా గులాబీ నేతలు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. సంక్షేమం, అభివృద్ధిని గడప గడపకూ వివరిస్తూ ఓటర్ల తలలో నాలుకలా మెదులుతున్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ కొందరి అభ్యర్థులనే ప్రకటించగా.. ప్రచారం కనిపించడం లేదు. దీంతో కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నేతలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారు. తాజాగా.. బుధవారం కరీంనగర్ జిల్లాలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) సమక్షంలో లక్షెట్టిపేట జడ్పీటీసీ(కాంగ్రెస్) ముత్తె సత్తయ్య, తిమ్మపూర్ ఉపసర్పంచ్ ముత్తె రాజ్‌కుమార్, సీనియర్ నాయకుడు చంద్రమౌళితోపాటు మరికొందరు చేరారు. వీరి చేరికతో లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల్లో బీఆర్ఎస్ బలం పెరిగి, కాంగ్రెస్ బలహీన పడినట్లయింది. ఇంకా.. కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ నాయకులు ఇతర పార్టీలలో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు.

**- మంచిర్యాల, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

.. మధ్యపేజీలో



మధ్య పేజీలో

# మళ్లా బీఆరెస్సే వస్తది



కాసిపేట, అక్టోబర్ 18 : సీఎం కేసీఆర్‌కు మహిళలంటే గౌరవం. మా కోసం అనేక పథకాలు తీసుకొచ్చి అమలు చేస్తున్నడు. ఆరోగ్యలక్ష్మి పేరిట దవాఖాన్లు ఏర్పాటు చేసి ఉచితంగా వైద్యం చేయిస్తున్నడు. గృహలక్ష్మి కింద ఇండ్లు ఇస్తున్నడు. ముఖ్యంగా కల్యాణలక్ష్మి తీసుకొచ్చి పేద యువతుల పెండ్లిళ్లకు సాయం చేస్తున్నడు. ఇప్పుడు సౌభాగ్య లక్ష్మి పేరిట మహిళలకు గౌరవ భృతి రూ. 3 వేలు ఇస్తమంటున్నడు. ఇది మంచి నిర్ణయం. సీఎం కేసీఆర్ మాట ఇచ్చిండంటే చేసి తీరుతడు. ఎట్లయినా మళ్లా బీఆరెస్సే వస్తది. నాలాంటి పేదోళ్లకు మేలైతది.

**- కలవేణి లక్ష్మి, కాసిపేట**

# మహిళలకు వరం.. సౌభాగ్యలక్ష్మి

**బీపీఎల్ కుటుంబాల మగువలకు గౌరవ భృతి రూ.3000**

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో చేర్చడంపై అతివల ఆనందహేల
- సీఎం కేసీఆర్ సార్ మాట ఇస్తే నెరవేరుస్తాడని వ్యాఖ్య

**భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)** మహిళల పక్షపాతిగా మారింది. ఉద్యోగ, ఉపాధి రంగాల్లో దూసుకుపోతున్న అతివల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నది. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించి రాజకీయాల్లో రాణించేలా చేసింది. ఒంటరి మహిళలు, వింతంతువులు, బీడీ కార్మికులకు ఆసరా అవుతూ ఆర్థిక సాయం అందిస్తున్నది. వడ్డీ లేని రుణాలు అందిస్తూ వ్యాపారంలో రాణించేలా చేస్తున్నది. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, అమ్మఒడి, ఆరోగ్యలక్ష్మి, గృహలక్ష్మి, సఖీ కేంద్రాలు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలు అమలు చేస్తూ ప్రయోజనం చేకూరుస్తున్నది. తాజాగా.. నిరుపేద మహిళలకు రూ.3000 గౌరవ భృతి ఇస్తామని కేసీఆర్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. ఇప్పటికే అనేక పథకాలు అమలు చేస్తున్న గులాబీ పార్టీ మరో పథకం ప్రకటించడంపై హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

**- ఆదిలాబాద్, అక్టోబర్ 18(నమస్తే తెలంగాణ)**

# కాంగ్రెస్‌లో కలవరం

- ఇంకా తేలని టికెట్ల పంచాయతీ
- పోటీ పడుతున్న మర్సుకోల సరస్వతి, గణేశ్ రాథోడ్, శ్యాం నాయక్, శేషరావు
- ఎవరికివారే అభ్యర్థినంటూ ప్రచారం
- స్పష్టత ఇవ్వని హస్తం పార్టీ.. అయోమయంలో కార్యకర్తలు
- అంతర్గత పోరుతో విసుగుపోతున్న ప్రజలు

మధ్య పేజీలో

**వివాదాలకు కేరాఫ్‌గా** నిలిచే కాంగ్రెస్‌లో టికెట్ల పంచాయతీ ఇంకా తేలలేదు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 54 మందికి టికెట్లు ఖరారు చేయగా, ఆసిఫాబాద్ నియోజకవర్గ అభ్యర్థిపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఇక్కడి నుంచి మర్సుకోల సరస్వతి, గణేశ్‌రాథోడ్, అజ్మీరా శ్యాంనాయక్, రాథోడ్ శేషరావు ఆశిస్తుండగా, ఎవరికి వారుగా విడిపోయి ప్రచారం చేయడం ఆ పార్టీ శ్రేణులను కలవర పెడుతున్నది. అధిష్టానం తమకంటే తమకే.. అవకాశమిస్తుందని చెప్పుకుంటుండగా, ఎవ్వరికో ఒకరికి టికెట్ ఇస్తే.. మిగతా ముగ్గురి పరిస్థితి ఏమిటన్నదానిపై చర్చ సాగుతోంది.

**- ఆసిఫాబాద్, అక్టోబర్ 18**



మహాగాంలో కోవ లక్ష్మి, ఆత్రం సక్కుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు


**బీఆర్ఎస్ ఎన్నికల** ప్రచారం ఊపందుకున్నది. బుధవారం ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని వాంకిడి, రెబ్బెన మండలాల్లో జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి, సిర్పూర్ నియోజకవర్గంలోని చింతల మానేపల్లి, కౌటాల మండలాల్లో ఎమ్మెల్యే కోనప్ప విస్తృతంగా పర్యటించగా, ప్రజలు అడుగడుగునా నీరాజనం పట్టారు. పదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూనే.. మ్యానిఫెస్టో గురించి అవగాహన కల్పించి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీ బూటకపు మాటలు నమ్మి మోసపోవద్దని, సాధించిన ప్రగతిని చూసి మరోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

**- కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ)**

# అడుగడుగునా నీరాజనం

- నియోజకవర్గాల్లో జోరుగా బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం
- ఆసిఫాబాద్‌లో కోవ లక్ష్మి, సిర్పూర్‌లో కోనప్ప పర్యటన
- అభివృద్ధి,సంక్షేమ పథకాలు వివరిస్తూ ముందుకు..
- కాంగ్రెస్, బీజేపీల బూటకపు మాటలు నమ్మి మోసపోవద్దని సూచన
- సాధించిన ప్రగతిని చూసి పట్టం కట్టాలని పిలుపు

.. మధ్యపేజీలో



నందికొండ గ్రామంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప